
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

సిద్దిపేట 5

బుధవారం 26 మార్చి 2025



ఆకతాయిల

భరతం పడుతున్న షీ టీం

- జిల్లాలో మూడు బృందాలు
- బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసులు
- జిల్లాలో 200 పైగా హాట్‌స్పాట్లు.. నిరంతరం నిఘా

8

ఎర్తింగ్ షాక్

ఉండదిక!

- నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు
- లో వోల్టేజీకి చెక్ పెట్టేలా..
- ఎలక్ట్రానిక్స్ వస్తువులకూ రక్షణ
- పైలెట్ ప్రాజెక్టుగా సిద్దిపేట విద్యుత్ డివిజన్

సిద్దిపేట టౌన్, మార్చి24 (ఆంధ్రజ్యోతి): వేసవి ఆరంభమైంది. ఉక్కపోతలు మొదలయ్యాయి. వీటితో పాటే అప్పుడప్పుడు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తున్నాయి. ఈ వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిద్దిపేట జిల్లా విద్యుత్ అధికారులు నడుం బిగించారు. విద్యుత్ సరఫరాలో ఎర్తింగ్ సమస్య వల్ల పరికరాలను ముడితే షాక్ తగలకుండా ఉండేందుకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రిస్టిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద గతంలో ఏర్పాటు చేసిన ఎర్తింగ్ ఫీట్ల వద్ద విద్యుత్ సిబ్బంది నీరు పడతున్నారు. దీని వల్ల నాణ్యమైన విద్యుత్ అందుతుందని అధికారులు చెబుతున్నారు. లో వోల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందంటున్నారు.



సిద్దిపేటలోని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ ఫీట్ వద్ద నీరు పడుతున్న విద్యుత్ సిబ్బంది

71 సబ్‌స్టేషన్లలో..

సిద్దిపేట విద్యుత్ డివిజన్ పరిధిలో 71 సబ్‌స్టేషన్లు, 18 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 12,800 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా, కాలనీవాసుల సహకారంతో ఎర్తింగ్ పీట్ల వద్ద నీరు పడుతున్నారు. వేసవికాలం మినహా ఏడాదికి రెండుసార్లు ఇలా నీరు పడితే ఎర్తింగ్ షాక్ రాకుండా ఉండటంతో పాటు వర్షకాలంలో ఉరుములు ఉరిమినప్పుడు, పిడుగులు పడినప్పుడు ఇంట్లోని ఎలక్ట్రానిక్ పరికరాలకు ఎలాంటి ముప్పు వాటిల్లే అవకాశముండదని అధికారులు వెల్లడిస్తున్నారు.

జిల్లాలో 5,86,350 కనెక్షన్లు

సిద్దిపేట జిల్లాలో 5,86,350 విద్యుత్ కనుక్షన్లు ఉన్నాయి. ఇందులో 3,52,800 గృహ కనెక్షన్లు, 44,989 కమర్షియల్, 1,73,360 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. ఇక పరిశ్రమలు, గ్రామాలు.. పట్టణాల్లో విద్యుత్ దీపాలు, వాటర్‌వర్క్స్‌కు సంబంధించి మరో 20 వేల కనెక్షన్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను వినియోగించే 1,81,365 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారు.

విద్యుత్‌కు ఎర్తింగ్ గుండెకాయ..



విద్యుత్ సరఫరాలో ఎర్తింగ్ గుండెకాయ వంటిది. దానిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ప్రతీ ఒక్కరూ ఇంటి ఆవరణలో ఎర్తింగ్ ఏర్పాటు చేసుకుని, వేసవి కాలం పూర్తయ్యే వరకు వారినికి ఒకసారి నీరు పట్టాలి. విద్యుత్‌కు సంబంధించి ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకరావాలి.

- రామచంద్రయ్య, డీఈ, సిద్దిపేట డివిజన్



మొదటి బహుమతికి కూపన్‌ను ఎంపిక చేస్తున్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ



డ్రా అనంతరం రెండో బహుమతి పొందిన కూపన్‌ను చూపుతున్న జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కళ్యాణ్‌సింగ్ చిత్రంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రా

విజేతల ఎంపిక

- హైదరాబాద్ యూనిట్‌లో డ్రా
- విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పిన అతిథులు
- ప్రథమ బహుమతిగా బైక్ గెలుపొందిన వేణుకృష్ణ



తృతీయ బహుమతికి ఎంపికైన కూపన్‌ను చూపుతున్న చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్

హైదరాబాద్ సిటీ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవ పురస్కారంలో భాగంగా హైదరాబాద్ యూనిట్‌లో కార్ అండ్ బైక్ రేస్ డ్రా కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు, సర్క్యులేషన్ సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రథమ విజేతను సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, ద్వితీయ విజేతను జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, తృతీయ విజేతను చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్ డ్రా తీసి ఎంపిక చేశారు. విజేతలకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ విజేతకు మోటార్ బైక్, ద్వితీయ విజేతకు 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, తృతీయ విజేతకు 32 ఇంచుల టీవీ అందజేయనున్నారు. అలాగే మరో 200 మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎంలు శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, డీసీఎం రవి, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే
ప్రథమ బహుమతి
సొప్పదండి వేణుకృష్ణ, సిద్దిపేట
ద్వితీయ బహుమతి
జి.సువర్ణలక్ష్మి, హైదరాబాద్
తృతీయ బహుమతి
ఎం.చెన్నయ్య, నాగర్‌కర్నూల్

కన్సొలేషన్ బహుమతుల విజేతలు 7

ఇంతకు ముందు, ఇకపైనా ఆంధ్రజ్యోతే



చాలా రోజులుగా మేం 'ఆంధ్రజ్యోతి' పాఠకులుగా ఉన్నాం. పోస్టు ద్వారా కూపన్లను పంపించాం. మొదటి బహుమతిగా బైక్ వచ్చిందని 'ఆంధ్రజ్యోతి' నుంచి ఫోన్ రాగానే చాలా సంతోషం అనిపించింది. వార్తల్లోనే కాదు ఆంధ్రజ్యోతి చేసే ప్రతిపనిలోనూ జెన్యూనిటీ ఉంటుందని అనిపించింది. ఇంతకు ముందు, ఇకపైనా మా ఇంట్లో పత్రిక 'ఆంధ్రజ్యోతి' మాత్రమే.

- సొప్పదండి వేణుకృష్ణ, మొదటి బహుమతి విజేత

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే అభిమానం



ఏబీఎన్-ఆంధ్రజ్యోతి అంటే మా కుటుంబానికి అభిమానం. పదేళ్లుగా పత్రిక చదువుతుంటాను. సంస్థ ఎండీ వేమూరి రాధాకృష్ణ రాసే 'కొత్త పలుకు' ఆసక్తిగా ఉంటుంది. రెండేళ్లుగా లక్కీడ్రా కూపన్లను పంపిస్తున్నాను. ఈ సంవత్సరం రెండో బహుమతి గెలుపొందడం ఆనందంగా ఉంది.

- జి.సువర్ణ లక్ష్మి, హైదరాబాద్

హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాల

- ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతుల ప్రారంభానికి అనుమతులు
- రూ. 44.12 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- బైరాన్ చెరువు సమీపంలో కళాశాల నిర్మాణానికి స్థల సేకరణ
- ఫలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి
- హుస్నాబాద్‌లో సంబరాలు



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం జీవో 18 ద్వారా ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 2025- 26 నుంచే తరగతులు ప్రారంభించేలా పరిపాలన అనుమతులను ఇచ్చారు. ఇందుకు ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి రూ. 44.12 కోట్లు మంజూరు చేశారు. ఈ కళాశాలలో బీటెక్ (సీఎస్ఈ), బీటెక్(సీఎస్ఈ) అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, బీటెక్ (ఐటీ), బీటెక్ (ఈసీఈ) నాలుగు కోర్సులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి కోర్సులో 60 మంది విద్యార్థులను తీసుకోనున్నారు. ఈ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి హుస్నాబాద్ మండలం నాగారం బైరాన్ చెరువు సమీపంలోని సర్వే నెంబరు 132లో 36 ఎకరాలను సేకరించారు. అలాగే కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీకి లా కళాశాల మంజూరు చేశారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎట్టకేలకూ ఫలించింది.

డిప్యూటీ సీఎంకు మంత్రి పొన్నం ధన్యవాదాలు

శాతవాహన యూనివర్సిటీ హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్‌లో లా కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులివ్వడంపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కళాశాలలను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యాశాఖ కమిషనర్ దేవసేనలను సత్కరించారు.

మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం..

హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. కళాశాల మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, తిరుపతిరెడ్డి, బంక చందు, చిత్తారి పద్మ, మేకల వీరన్న యాదవ్, నాయకులు సంజీవరెడ్డి, దండి లక్ష్మి, కోడం ప్రభాకర్, వీరన్న, చంద్రయ్య రమేశ్‌నాయక్, రాములు, ఎన్ఎస్‌యూఐ నాయకులు కూన విశ్వతేజ, చిన్నవేణి విద్యాసాగర్, రాహుల్, అనిల్ తదితరులున్నారు. ఈ కాలేజీల మంజూరుకు కృషి చేసిన మంత్రి పొన్నంను శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ హైదరాబాద్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు

హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు కృషి చేసిన రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గం గత బీఆర్ఎస్ పాలన కంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మంత్రి పొన్నం హయాంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నదన్నారు.

స్వీయ క్రమశిక్షణ, సెల్ఫ్ మోటివేషన్‌తో

సివిల్స్ సాధించవచ్చు

- కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి
- సివిల్స్ సర్వీసెస్‌పై విద్యార్థులకు అవగాహన

సిద్దిపేట కల్చరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సెల్ఫ్ మోటివేషన్, సెల్ఫ్ డిసిప్లేన్ పాటిస్తే సివిల్ సర్వీసెస్ సులువుగా సాధించవచ్చని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి స్పష్టం చేశారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సులో కలెక్టర్ మనుచౌదరి పాల్గొని ప్రిలిమినరీ, మెయిన్స్‌లో ఉండే పేపర్లు, మార్కుల విధానం, ఇంటర్వ్యూకు ఎలా సిద్ధమవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలు ఏం ఉపయోగపడుతాయి. నోట్స్ తయారు చేసుకునే విధానంపై సుమారు రెండు గంటల పాటు సమగ్రంగా వివరించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్‌పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమామహేశ్వరి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డాక్టర్ లీలావతి, మహేష్, జగదీశ్వరచారి, అధ్యాపకులు, పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

10 వారాలు...12 లక్షల మంది భక్తులు

- హోరెత్తిన మల్లన్న ఆలయ జానపదుల జాతర
- రూ.5.83 కోట్లు బుకింగ్, రూ.2.79కోట్లు హుండీ ఆదాయం

చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం తెల్లవారుజామున నిర్వహించిన అగ్నిగుండాలతో ముగిసిన నేపథ్యంలో అందరిదృష్టి బుకింగ్, హుండీ లెక్కింపుల ఆదాయంపై మళ్లింది. ఇతర ఆలయాలకు భిన్నంగా ఇక్కడ మూడునెలలపాటు కొనసాగుతున్న జానపదుల జాతరకు తరలివచ్చే భక్తుల సంఖ్య ఏయేటి కాయేడు రికార్డు స్థాయిలో పెరుగుతుంది. ఈ ఏడాది జాతర సందర్భంగా 10లక్షల మంది భక్తులు తరలివస్తారని ఆలయ వర్గాలు అంచనా వేశాయి. కానీ 10వారాలల జాతరలో సుమారు 12లక్షలమంది భక్తులు తరలివచ్చినట్లు తెలిసింది.

వారాలు తగ్గినా...

పది వారాల జాతరలో భాగంగా మొదటివారం రూ.61,81,228, 2వ వారం రూ.43,16,277, 3వ వారం రూ.43,28,742, 4వ వారం రూ.60,19,802, 5వ వారం రూ.48,10,683, 6వ వారం రూ.45,64,495, 7వవారం రూ.59,20,661, 8వ వారం రూ.58,20,661, 9వవారం రూ.68,46,587, 10వ వారం రూ.76,13,190 ఆదాయం సమకూరింది. గత డిసెంబరు 29న జరిగిన కల్యాణం, మహాశివరాత్రి పర్వదినాలతో పాటు మొత్తం మూడునెలల కాలంలో రూ.6,07,25,941 ఆదాయం చేకూరింది. గతేడాది 12వారాల జాతరలో రూ.6.07కోట్ల బుకింగ్ ఆదాయం సమకూరగా, ఈయేడాది రెండువారాలు తగ్గినా అదేస్థాయిలో ఆదాయం సమకూరింది. ఈయేడాది ముందస్తు వారాల జాతరలో గతేడాదికన్నా తక్కువ బుకింగ్ ఆదాయం రాగా, చివరివారాల్లో భారీగా పుంజుకుంది. 2వ వారం అత్యల్పంగా, చివరివారం అత్యధికంగా బుకింగ్ ఆదాయం వచ్చింది.

నాలుగుసార్లు హుండీ లెక్కింపు

డిసెంబరు 29న నిర్వహించిన మల్లన్న కల్యాణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. నాటి నుంచి ప్రతీ శని, ఆదివారంతో పాటు బుధవారం కూడా భక్తులు తరలివచ్చి దండిగా కానుకలు హుండీల్లో సమర్పించుకున్నారు. దీంతో ఎప్పుడు హుండీలు విప్పినా అరకోటికిపైగా లభ్యమవుతూవస్తుంది. జనవరి 16న రూ.73,14,488 నగదు, 134గ్రాముల మిశ్రమ బంగారం, 9.300కిలోల మిశ్రమ వెండి, 26విదేశీ కరెన్సీ నోట్లు, 10క్వింటాళ్ల మిశ్రమ బియ్యం, జనవరి 31న రూ.58,47,941 నగదు, 31 గ్రాములు బంగారం, 6కిలోల వెండి, 24 విదేశీ కరెన్సీ నోట్లు, 11 క్వింటాళ్ల ఒడిబియ్యం, ఫిబ్రవరి 20న రూ.78,31,047 నగదు, 82 గ్రాముల బంగారం, 5.100 కిలోల వెండి, 13 క్వింటాళ్ల ఒడిబియ్యం, 130 విదేశీ కరెన్సీ నోట్లు, మార్చి 7న రూ69,11,633 నగదు, 46 గ్రాముల బంగారం, 5.200కిలోల వెండి, 14క్వింటాళ్ల ఒడిబియ్యం, 14విదేశీ కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయి. ఈనెల 31తో ఆర్థికసంవత్సరం ముగియనుండడంతో ఇటీవల పూర్తయిన 10వవారం జాతరకు భక్తులు ఇతర వారాలకు అధికంగా తరలిరావడంతో కానుకలు, ఒడిబియ్యం హుండీల లెక్కింపునకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో మరో అరకోటికిపైగా హుండీ ఆదాయం పెరగనున్నది.

మల్లన్న ఆలయంలో సీల్డ్‌టెండర్ కమ్ బహిరంగ వేలంపాట

కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ లీజు, సెల్‌ఫోన్ డిపాజిట్ కేంద్రం లైసెన్స్ జారీ కోసం మంగళవారం ఆలయాధికారులు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ కల్యాణ మండప ఆవరణలోని షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాప్ నెం-2 నుంచి షాప్ నెం-26 వరకు ఏడాది ప్రాతిపదికన వేలం నిర్వహించారు. పలు షట్టర్లను ఏడాదికి రూ.87,600, మరి కొన్నింటికి రూ.1,23,600 చొప్పున కేటాయించారు. భక్తుల సెల్‌ఫోన్ డిపాజిట్ చేసుకునేందుకు ఒకే టెండర్ షెడ్యూల్ దాఖలవడంతో వాయిదా వేశారు. అలాగే నిత్యాన్నదానసత్రం ఎదురుగా గల షాపుల లీజుకు టెండర్ వేలం వాయిదా వేసినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. ఆయా టెండర్ల నిర్వహణకు సంబంధించి ఈనెల 23న షెడ్యూల్ జారీ చేయాల్సి ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా ఈ నెల 24న షెడ్యూల్ జారీ చేయడం తగదని పలువురు ఆలయ వర్గాల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఈవో రామాంజనేయులు మాట్లాడుతూ అగ్నిగుండాలు ఉండటంతో ఈనెల 23న జారీ చేయలేదని, టెండర్‌దారుల వినతి మేరకు ఈనెల 24న షెడ్యూల్ ప్రకారం జారీ చేశామని, నిబంధనల ప్రకారం వేలంపాటలు నిర్వహించినట్లు తెలిపారు.



కానుకలను లెక్కిస్తున్న మహిళా సేవాసమితి సభ్యులు

నిత్యాన్నదానపథకానికి భారీగా విరాళాలు

నిత్యాన్నదాన పథకం ద్వారా ఆలయం ఆధ్వర్యంలో నిత్యం 100 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ ఏడాది జాతరలో భక్తులు నిత్యాన్నదానపథకానికి భారీగా విరాళాలు సమర్పించారు. అంతేకాకుండా పలువురు వెండి తొడుగు మొక్కుబడులు, పూజాసామాగ్రిని అందించారు.

సంగారెడ్డి కెనాల్‌పై రైతులతో సమావేశం


రైతుల అభిప్రాయం తెలుసుకుంటున్న ఆర్డీవో

నర్సాపూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి కెనాల్ కోసం భూసేకరణ ప్రక్రియ మళ్లీ మొదలైంది. మంగళవారం నర్సాపూర్ లోని రైతువేదికలో శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్క గ్రామంలో సంగారెడ్డి కెనాల్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించి వారి నుంచి అభిప్రాయాలతో పాటు అభ్యంతరాలు, ఇతర ఫిర్యాదులు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవోతో పలువురు రైతులు తమకు పరిహారం విషయంలో స్పష్టత ఇవ్వాలని తమకు అన్యాయం చేయవద్దని సూచించారు.

ధ్రువపత్రాల కోసం నిరుద్యోగుల పడిగాపులు

- తహసీల్దార్, మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు
- పత్రాలు జారీ చేయడం లేదని ఆందోళన


కుల, ఆదాయ ధ్రువపత్రాలు జారీచేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు

కోహీర్/మనోహరాబాద్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : కుల, నివాస ధ్రువపత్రాలు జారీ చేయడం లేదని మండల కేంద్రమైన కోహీర్, మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయా గ్రామాల నిరుద్యోగులు ఆందోళన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ సంక్షేమ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల ఆర్థిక కార్పొరేషన్ రుణాలను అందించేందుకు నిర్ణయించింది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే కచ్చితంగా కుల, ఆదాయ ధ్రువపత్రాలు అవసరం ఉంది. అయితే ధ్రువపత్రాల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకుని అప్రూవల్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే అధికారులు సర్టిఫికేట్లు జారీచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరుద్యోగులు పేర్కొన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరగా.. సర్వర్ ఎర్రర్ కారణంగా మీసేవ వెబ్‌సైట్ బీజీ ఉండడం వల్ల ధ్రువపత్రాల జారీలో ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలో ధ్రువపత్రాల కోసం ఇటు తహసీల్దార్ కార్యాలయం, అటు మీసేవ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని నిరుద్యోగులు వాపోతున్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి


రాజయ్య(ఫైల్)

చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : బోరు మోటార్‌ను తీస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి గాయపడ్డ రైతు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన చిగురు రాజయ్య(60) తనకున్న భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వరి సాగుచేశాడు. భూగర్భ జలాలు అడుగంటడంతో బావిలో నీరులేక సొంత భూమిలో సాగుచేస్తున్న వరి ఎండిపోయింది. కౌలుకు తీసుకున్న పొలంలో బోరుకు మోటారు బిగించుకునేందుకు ఇటీవల బావిలో దిగి మోటార్ వెలికితీస్తుండగా ప్రమాదవశాత్తు జారికింది పడిపోయాడు. దీంతో కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. కుటుంబీకులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదుచేయడంతో కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

ఉపాధిహామీ కూలీ హఠాన్మరణం


చాందీభీ(ఫైల్)

ఝరాసంగం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ కూలీ హఠాన్మరణం చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన చాందీభీ(55) ఉపాధి పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా కళ్లు తిరిగి కిందపడి మృతిచెందింది. ఈ విషయాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపీడీవో సుధాకర్‌కు సమాచారమందించగా.. అక్కడికి వెళ్లి పరిశీలించగా.. మృతిచెందినట్టు తెలిసింది. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చూస్తానని హామీఇచ్చారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉండగా.. ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. భర్త రెండేళ్ల క్రితం మృతిచెందాడు.

అకాల వర్షం. అపార నష్టం

- వందల ఎకరాల్లో నేలకొరిగిన మొక్కజొన్న పంట


సజ్జాపూర్‌లో ఓ రైతు పొలంలో నేలకొరిగిన మొక్కజొన్న పంట

కోహీర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కోహీలో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మండలంలోని సజ్జాపూర్, ఖానాపూర్, కోహీర్, బడంపేట తదితర గ్రామాల్లోని వందల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయి. పంట చేతికి వచ్చే సమయంలోనే అకాల వర్షానికి నష్టం జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మెదక్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీపీవో యాదయ్య గ్రామాల పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలంలోని రుద్రారం, చందంపేట గ్రామాలను డీపీవో ఆకస్మికంగా సందర్శించారు. చందంపేటలో వైకుంఠధామం, డ్రైనేజీలు, రుద్రారంలో నర్సరీలో మొక్కలను పరిశీలించి మాట్లాడారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.

పదవీ విరమణ అపురూప ఘట్టం

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పదవీ విరమణ ఒక అపురూప ఘట్టమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్ పేర్కొన్నారు. మెదక్ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ గణపతి పదవీ విరమణ పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్‌లో సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై గణపతి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ప్రవీణ కుమార్, ఏవో అంజాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

నాగల్‌గిద్ద, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కరస్‌గుత్తి 30 పడకల ఆస్పత్రిని సికింద్రాబాద్ ఏరియా వైద్యశాలకు చెందిన కాయకల్ప బృందం మంగళవారం సందర్శించింది. సూపరింటెండెంట్ అనురాధ నేతృత్వంలో నర్సింగ్ ఆఫీసర్ అమ్ములరాణి, డాక్టర్ రాధాక్రిష్ణ, ప్రవీణ్ బృందం ఆస్పత్రి పరిశుభ్రత ఇన్ పేషెంట్‌తో పాటు రోగులకు అందుతున్న వైద్యసేవలు, చికిత్సల గురించి తెలుసుకున్నారు.

రాష్ట్రస్థాయి ఉత్సవాలకు 10 మంది ఎంపిక

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ రాష్ట్రస్థాయి ఉత్సవాలకు 10 మంది యువత ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.హుస్సేన్ తెలిపారు. యువ ఉత్సవ్ -2025లో భాగంగా రెండురోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ ఉత్సవాల్లో మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 150 మంది పాల్గొనగా.. 10 మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వర్షశర్మ(కామారెడ్డి), శ్రావణి(సంగారెడ్డి), రాజ్‌పురోహిత్(మెదక్), హైమావతి(కామారెడ్డి). మౌనిక(సంగారెడ్డి), కసీం(మెదక్), అంజలి(కామారెడ్డి), నవ్యశ్రీ(సంగారెడ్డి), హర్షిణిసౌమ్య(కామారెడ్డి), ప్రజ్వల(సంగారెడ్డి).



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో పాల్గొన్న సెల్‌కాన్ ఐపెక్స్ ప్రైవేట్ లిమిటెట్ ఈడీ రేతినేని మురళీకృష్ణ, జేఎస్పీ హ్యుందాయ్ సీఈఓ కల్యాణ్‌సింగ్ ఠాగూర్, చందన బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జేవీ.సురేష్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్య, ఆంధ్రజ్యోతి అడ్వర్టైజ్‌మెంట్ జీఎం శ్రీనివాస్, శివప్రసాద్, సర్క్యులేషన్ సీనియర్ డీజీఎం ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మూర్తి, స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి మురళీకృష్ణ

కన్సొలేషన్ విజేతలు వీరే...

సంఖ్య	పేరు	గ్రామం	జిల్లా
1.	ఎస్.శ్రీనివాస్	ముస్త్యాల	సిద్దిపేట
2.	రాఘవేంద్రరావు	ఉప్పల్	హైదరాబాద్
3.	అమయా ఫాతిమా	సంగపూర్	సిద్దిపేట
4.	మహబూబ్ సుభానా	హయత్‌నగర్	రంగారెడ్డి
5.	పి. లలితకుమారి	కొత్తపేట	హైదరాబాద్
6.	పి.సంజన	సంగారెడ్డి	సంగారెడ్డి
7.	వి. అజయ్‌కుమార్	సికింద్రాబాద్	హైదరాబాద్
8.	కె.కృష్ణారావు	కొత్తపేట	హైదరాబాద్
9.	వీరేశం శివనూరి	నాగోల్	హైదరాబాద్
10.	సాయిరోహిత్ పాతూరి	మెహిదీపట్నం	హైదరాబాద్
11.	ఎం. సార్లకుమారి	ముసారంబాగ్	హైదరాబాద్
12.	ఎస్.వెంకటేశ్వరరావు	నిజాంపేట్	హైదరాబాద్
13.	ఎం.గణేష్	సిద్దిపేట	సిద్దిపేట
14.	సత్యనారాయణ	తుకారాంగేట్	హైదరాబాద్
15.	శేషుపద్మనాభరావు	జహీరాబాద్	సంగారెడ్డి
16.	పాండు రంగారావు	మాదాపూర్	హైదరాబాద్
17.	బి.శ్రీహరి	దోమలగూడ	హైదరాబాద్
18.	కె. సోమశేఖర్‌రెడ్డి	జగద్గిరిగుట్ట	హైదరాబాద్
19.	ఎండీ.అబ్దుల్ అలీం	బహదూర్‌పురా	హైదరాబాద్
20	శ్రీహన్	మలక్‌పేట	హైదరాబాద్
21	కె.రామచంద్రరావు	ఎర్రగడ్డ	హైదరాబాద్
22.	వి.సాంబశివరావు	బండ్లగూడ	హైదరాబాద్
23.	పి.స్నేహ	జహీరాబాద్	సంగారెడ్డి
24.	డాక్టర్ పి.ప్రసాద్ రావు	ఉప్పల్	హైదరాబాద్
25.	బి. శ్రీహరి	కొంపల్లి	మేడ్చల్
26.	జి.నవీన్	హవేలిఘణాపూర్	మెదక్
27.	వి.నారాయణమ్మ	నాచారం	హైదరాబాద్
28.	పి.లింగంగౌడ్	శివంపేట	మెదక్
29.	ఎం.శ్రీరాములు	ఖైరతాబాద్	హైదరాబాద్
30.	పి. భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్
31.	కె.వెంకటేష్	బోరబండ	హైదరాబాద్
32.	సీహెచ్. భద్ర	అత్తాపూర్	హైదరాబాద్
33.	కె.అమృతరావు	ఇంద్ర కాలనీ	సంగారెడ్డి
34.	కె.వినోద్	సిద్దిపేట	సిద్దిపేట
35.	పి. హద్విత	కుత్బుల్లాపూర్	హైదరాబాద్
36.	ఎస్. మల్లికార్జున్‌రావు	జగద్గిరిగుట్ట	హైదరాబాద్
37.	కె.సుధాకర్‌రెడ్డి	చైతన్యపురి	హైదరాబాద్
38.	బి.కస్తూరి దేవి	ఉప్పల్	హైదరాబాద్
39.	బి. శశిరేఖ	బర్కత్‌పుర	హైదరాబాద్
40.	ఎన్. భవిష్యరెడ్డి	ఉప్పల్	హైదరాబాద్
41.	టి.హరి ప్రసాద్	గండిపేట	హైదరాబాద్
42.	ఎస్. కృష్ణ	సరూర్‌నగర్	హైదరాబాద్
43.	ఎం.జయలక్ష్మి	అల్వాల్	హైదరాబాద్
44.	సాబీర్‌పాషా	మల్కాజ్‌గిరి	హైదరాబాద్
45.	సి.వెంకటేశ్వరరావు	గోల్కొండ	హైదరాబాద్
46.	మహమ్మద్ మదార్	సిద్దిపేట	సిద్దిపేట
47.	జి.సునీత	ముషీరాబాద్	హైదరాబాద్
48.	ఎస్‌కే. సమీర్	గజ్వేల్	సిద్దిపేట
49.	విధాతరాణి	యూసఫ్‌గూడ	హైదరాబాద్
50.	జి. కార్తీక్	షేక్‌పేట	హైదరాబాద్
51.	పి.వర్షిత	సరూర్‌నగర్	హైదరాబాద్
52.	మన్విత్	సికింద్రాబాద్	హైదరాబాద్
53.	వర్షిణి	దమ్మాయిగూడ	మేడ్చల్
54.	కేఆర్.రెడ్డి	జీడిమెట్ల	హైదరాబాద్
55.	డి.శ్రుతి	ఎస్ఆర్ నగర్	హైదరాబాద్
56.	పి. సమన్వితరెడ్డి	బోరబండ	హైదరాబాద్
57	పి.అనుపమ	అమీర్‌పేట	హైదరాబాద్
58.	డి. రేఖ	చేర్యాల్	సిద్దిపేట
59.	కె శ్రీదేవి	సిద్దిపేట	సిద్దిపేట
60.	టి.సందీప్	సిద్దిపేట	సిద్దిపేట
61.	ఎన్. హరిబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్
62.	శ్రీశైలం	షాద్‌నగర్	రంగారెడ్డి
63.	ఎస్. సుమీరా	రహమత్‌నగర్	హైదరాబాద్
64.	జి.వింద్యాప్రకాష్	జవహర్‌నగర్	హైదరాబాద్
65.	వి.నాగపుష్పవతి	గచ్చిబౌలి	హైదరాబాద్
66.	జి.రమణ	చందానగర్	హైదరాబాద్
67.	కె.లావణ్య	హైదర్షాకోట్	హైదరాబాద్
68.	ఎ. హనుమంతుడు	దీనదయాళ్‌నగర్	హైదరాబాద్
69.	ఎ.ఫాతిమా	రాజేంద్రనగర్	రంగారెడ్డి
70.	జి.మహేష్	శంకర్‌పల్లి	రంగారెడ్డి
71.	కె.శివవర్షిత	ధరూర్	వికారాబాద్
72.	డి.స్వప్న	గజ్వేల్	సిద్దిపేట
73.	పి.భార్గవి	సికింద్రాబాద్	హైదరాబాద్
74.	డి. సవిత	ఎల్‌బీనగర్	హైదరాబాద్
75.	కె. నేహశ్రీ	బోరబండ	హైదరాబాద్
76.	డి.వెంకటరమణారెడ్డి	బండ్లగూడ	హైదరాబాద్
77.	జె.సంతోషిమాత	సిద్దిపేట	సిద్దిపేట
78.	కె.నవీన	ఉప్పల్	హైదరాబాద్
79.	కె.వెంకటేష్	కేశంపేట్	రంగారెడ్డి
80.	బి. మోహిత్‌శ్రీసాయితేజ	బాలానగర్	హైదరాబాద్
81.	యు.రచన	మాదాపూర్	హైదరాబాద్
82.	ఎస్.రామనాథబాబు	కూకట్‌పల్లి	హైదరాబాద్
83.	డి.గోవిందమ్మ	యూసఫ్‌గూడ	హైదరాబాద్
84.	డాక్టర్ నిహంత్‌రెడ్డి	బాలానగర్	హైదరాబాద్
85.	బి.ప్రియరంజన్	హయత్‌నగర్	రంగారెడ్డి
86.	ఎం. రాజు	చిల్కూరు	రంగారెడ్డి
87.	వి. పవన్ కార్తీక్	మియాపూర్	హైదరాబాద్
88.	పి.కనకప్రసాద్	బాలానగర్	హైదరాబాద్
89.	టి.వినిత	సిద్దిపేట	సిద్దిపేట
90.	ఎస్.వీరేశం	ఉప్పల్	హైదరాబాద్
91.	కె.పద్మావతి	మౌలాలి	హైదరాబాద్
92.	పి.ప్రేమలత	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
93.	టి.వెంకట నరేంద్రనాథ్	రామంతపూర్	హైదరాబాద్
94.	కె.లక్ష్మణ్	బాగ్‌అంబర్‌పేట్	హైదరాబాద్
95.	కె.రామచంద్రరావు	మారేడ్‌పల్లి	హైదరాబాద్
96.	కె.లోకేష్	ముసారాంబాగ్	హైదరాబాద్
97.	ఎ.శంకర్	బాలాపూర్	హైదరాబాద్
98.	ఓ. ప్రవీణ్ కుమార్	మోతీనగర్	హైదరాబాద్
99	కె. మదనాచారి	దమ్మాయిగూడ	మేడ్చల్
100.	జి.రుద్ర	సదాశివపేట	సంగారెడ్డి
101	జి. మంజుల	వెలికట్ట	సిద్దిపేట
102.	ఎ.రామచంద్రారెడ్డి	చేర్యాల	సిద్దిపేట
103	బి.అశోక్	గోల్నాక	హైదరాబాద్
104.	వి. లక్ష్మి	కొత్తపేట	హైదరాబాద్
105	ఎండి. షంషీర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
106	ఎం.డి.విక్టోరియా	లాలాగూడ	హైదరాబాద్
107.	బి.నరేష్	తాండూరు	వికారాబాద్
108	పి. దీప్తి	పద్మారావునగర్	హైదరాబాద్
109	ఎన్.జితేంద్ర సాయి	షేక్‌పేట్	హైదరాబాద్
110	జి.అద్విత్	కొండాపూర్	హైదరాబాద్
111	ఎం. భవిక	బోరబండ	హైదరాబాద్
112	కె.శ్రీనివాస్ రెడ్డి	దోమ	వికారాబాద్
113	గడ్డం సురేఖ	ఎల్కతుర్తి	వరంగల్
114	సీహెచ్ చంద్రకాంధర్‌రావు	బేగంపేట	హైదరాబాద్
115	సి.బి. శ్రీ రంగస్వామి	మల్లంపేట	హైదరాబాద్
116	డాక్టర్ నందుల బుచ్చిరామయ్య	మాసబ్‌ట్యాంక్	హైదరాబాద్
117	కె.బస్వరాజ్	టేక్మాల్	మెదక్
118	ఎం.ఆషాలత	గీతానగర్	సంగారెడ్డి
119	జి.బాలచందర్	ఆందోల్	సంగారెడ్డి
120	ఎం. రాములు	మెదక్	సిద్దిపేట
121	బి.వి. రమణరావు	అమీర్‌పేట	హైదరాబాద్
122	పి.మహేశ్వరి	మెట్టుగూడ	హైదరాబాద్
123	పి.కృష్ణమూర్తి	ఖైరతాబాద్	హైదరాబాద్
124.	యు.సుజాత	రామచంద్రపురం	సంగారెడ్డి
125	ఎ. హిమబిందు	పరిగి	వికారాబాద్
126	జె.కాశీనాథ్	హఫీజ్‌పేట్	హైదరాబాద్
127	టి.పార్థీవ్ కృష్ణ	శంషాబాద్	రంగారెడ్డి
128	సి.చంద్రకళ	మెహిదీపట్నం	హైదరాబాద్
129	టి. వీరేశం	నిజాంపేట	హైదరాబాద్
130	ఎండి.సనా	గజ్వేల్	సిద్దిపేట
131	డి.ఇందిర	విద్యానగర్	హైదరాబాద్
132	ఎస్. శేఖర్	హస్తినాపురం	హైదరాబాద్
133	కె.సిద్ధిరెడ్డి	బోడుప్పల్	హైదరాబాద్
134	వి. నిత్య	మియాపూర్	హైదరాబాద్
135	ఇ.నవిత్‌రెడ్డి	షాద్‌నగర్	రంగారెడ్డి
136	కె.బాలాగౌడ్	నారాయణఖేడ్	సంగారెడ్డి
137	టి.లక్ష్మి	ఫిల్మ్‌నగర్	హైదరాబాద్
138	కె. పున్నం రాజు	అంబర్‌పేట్	హైదరాబాద్
139	ఎండి. జాఫర్	మేడ్చల్	రంగారెడ్డి
140	ఎం.ప్రత్యూష	పంజాగుట్ట	హైదరాబాద్
141	వై.మాధురి	యాప్రాల్	హైదరాబాద్
142	ఎం.కృష్ణ మోహన్	ఖైరతాబాద్	హైదరాబాద్
143	టి.రామకృష్ణారావు	ఆదిత్యనగర్	హైదరాబాద్
144	పి.బాలయ్య	హుస్నాబాద్	సిద్దిపేట
145	సి. విజయ్‌కుమార్	చేర్యాల	సిద్దిపేట
146	ఇ.శ్రీకాంత్	రామాయంపేట	మెదక్
147	టి.తేజోభాస్కర్	అల్వాల్	హైదరాబాద్
148	ఎం.సహస్ర	కులకచర్ల	వికారాబాద్
149	పి. పద్మ	బాలానగర్	హైదరాబాద్
150	డి. ఆంజనేయులు	ఆమన్‌గల్	రంగారెడ్డి
151	జి.సాగర్	హుస్నాబాద్	సిద్దిపేట
152	షేక్ కమల్‌బాషా	గోల్కొండ	హైదరాబాద్
153	బి. సోమారెడ్డి	ఫిర్జాదిగూడ	హైదరాబాద్
154	జి.శ్రీదేవి	కొత్తూరు	రంగారెడ్డి
155	పి.హనుమంత్ రెడ్డి	అబ్దులపూర్‌మెట్	రంగారెడ్డి
156	వి.ఆధ్యరెడ్డి	నంగునూర్	సిద్దిపేట
157	బి.విద్యాసాగర్	జహీరాబాద్	సంగారెడ్డి
158	బి.కృష్ణ	గోషామహల్	హైదరాబాద్
159	డి.భరత్	షాద్‌నగర్	రంగారెడ్డి
160	వి.హేమహర్షిత	నాచారం	హైదరాబాద్
161	బి.సత్యనారాయణ	పొన్నాల	మేడ్చల్
162	బి.నవీన్‌యాదవ్	అల్మాస్‌గూడ	రంగారెడ్డి
163	ఎం.కార్తీక్	హఫీజ్ నగర్	హైదరాబాద్
164	ఎం. నర్సింహులు	పటాన్‌చెరు	సంగారెడ్డి
165	ఎం.వినోదమోహన్‌రెడ్డి	మేడ్చల్	మేడ్చల్
166	సయ్యద్ అమీర్ పీర్	టోలిచౌకి	హైదరాబాద్
167	ఎస్.వీరన్న	పోతిరెడ్డిపల్లి	సంగారెడ్డి
168	టి.సత్యనారాయణ	నాగోల్	హైదరాబాద్
169	జి.శ్యామ్ రావు	కళాసిగూడ	హైదరాబాద్
170	టి.సుశీల	హిమాయత్‌నగర్	హైదరాబాద్
171	టి.రాధాకృష్ణమూర్తి	చిక్కడపల్లి	హైదరాబాద్
172	టి. ఆశ్రిత్ రెడ్డి	ఘట్‌కేసర్	మేడ్చల్
173	వి. జయతులసి	సఫిల్‌గూడ	హైదరాబాద్
174	జి.అన్విత్	దుబ్బాక	సిద్దిపేట
175	బి.రామచందర్	ఉప్పల్	హైదరాబాద్
176	టి. సమీర్ కుమార్	బీరంగూడ	హైదరాబాద్
177	టి. మల్లేశం	కూకట్‌పల్లి	హైదరాబాద్
178	ఎస్.రహేనా	బోరబండ	హైదరాబాద్
179	వై. రాజేశ్వరి	మల్కాజిగిరి	హైదరాబాద్
180	వి. శ్రీదేవి	మోతీనగర్	హైదరాబాద్
181	ఎస్. రామస్వామి	నాగారం	మేడ్చల్
182	ఎన్. స్వర్ణకుమారిదేవి	కూకట్‌పల్లి	హైదరాబాద్
183	ఎస్.మహేందర్	అల్వాల్	హైదరాబాద్
184	డి.రాజు	హౌసింగ్ బోర్డు	మెదక్
185.	టి.లావణ్య	నేరేడ్‌మెట్	హైదరాబాద్
186	వి.జయశ్రీ	మెదక్	మెదక్
187	ఎండి. షంషేర్ అలీ	బాలాపూర్	హైదరాబాద్
188	ఎం.లక్ష్మి	మల్కాజిగిరి	హైదరాబాద్
189	సి.నరేష్	మనోహరాబాద్	మెదక్
190	సి.రాజ్యలక్ష్మి	బంజారాహిల్స్	హైదరాబాద్
191	జి.వైష్ణవి	దుబ్బాక	సిద్దిపేట
192	మేఘన	సికింద్రాబాద్	హైదరాబాద్
193	ఎం.సాయిసుజన	కొంపల్లి	మేడ్చల్
194	కె.సాయిశాంతి	హస్తినాపురం	హైదరాబాద్
195	డి.పరమేశ్వర్	రాజేంద్రనగర్	రంగారెడ్డి
196	ఎం.అనీష్ రెడ్డి	సంగారెడ్డి	సంగారెడ్డి
197	దేవేందర్	చింతల్	హైదరాబాద్
198	ఎ.తనిష్క	ఆసిఫ్‌నగర్	హైదరాబాద్
199	పి. సత్యనారాయణ	రాంనగర్	సిద్దిపేట
200	రాజు	బోరబండ	హైదరాబాద్

మల్లన్న గుట్టకు ఉత్సవశోభ

- శివపార్వతుల కల్యాణానికి ముస్తాబు
- 48 వార్షికోత్సవానికి సర్వం సిద్ధం
- నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
- కన్నుల పండుగగా జరుగనున్న ఉత్సవాలు
- నేడు మల్లన్న కల్యాణోత్సవం



గుట్ట కింది భాగంలో ఉన్న భ్రమరాంబ సహిత మల్లికార్జున ఆలయం



ప్రధాన ఆలయంలో వెలిసిన స్వయంభూ శివలింగం

వెల్దుర్తి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొండాకోనల్లో అందమైన ప్రకృతి ఒడిలో వెలసిన బస్వాపూర్ మల్లన్న గుట్ట మల్లిఖార్జున ఆలయం కల్యాణోత్సవానికి సిద్ధమైంది. వెల్దుర్తి మండల పరిధిలోని బస్వాపూర్ శివార్లలో మల్లన్నగుట్టగా పిలుచుకునే కొండపై భారీ రాతి బండ కింద మల్లిఖార్జునుడు లింగ రూపంలో స్వయంభూవుగా వెలియడం ఇక్కడి ప్రత్యేకత. ఈ లింగం ప్రతీ ఏటా పెరుగుతుంటుందని భక్తుల నమ్మకం. ఎగువన ఉన్న గుట్ట పైనుంచి వచ్చే నీటి ధారలతో ఆలయం ఎదుట కొలను ఏర్పడింది. వనమూలికలతో కూడిన ఈ నీటిలో స్నానం చేస్తే రోగాలు నయమవుతాయని భక్తులు నమ్ముతారు. ఈ ఆలయాన్ని 12వ శతాబ్దంలో నందికొండ ప్రాంతానికి చెందిన మహాశిల్పి నాగయ్య నిర్మించారని ఆనవాళ్ల ద్వారా గుర్తించారు. ఇదే ప్రాంగణంలో రాధాకృష్ణుల ఆలయం కూడా ఉండటం విశేషం. దుర్గమమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఆలయం ఎదుట అప్పటల్లో బసవారాధ్య సిద్ధుడు గ్రామాన్ని నెలకొల్పగా ఆయన పేరిట బస్వాపూర్‌గా పిలువబడుతుందని స్థలపురాణం ప్రచారంలో ఉంది. అప్పట్లో ఇక్కడ స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేవారు. కాలక్రమంలో ఉత్సవాలు ఆగిపోగా.. 48 సంవత్సరాల క్రితం నుంచి ఉత్సవాలను తిరిగి ప్రారంభించారు.



ఆలయం ఎదుట కోనేరు

మూడు రోజుల ఉత్సవాలు

నేటి నుంచి మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలను నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. నేడు గణపతి పూజ, పుణ్యాహవాచనము, అఖండ దీపస్థాపన, దేవతా ఆవాహనము, కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, గణపతి పూజల, పూర్ణాహుతి, రేపు ప్రత్యేక పూజలు, భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం, పల్లకీసేవ, బోనాలు, సాంస్కృతి కార్యక్రమాలు, అఖండ భజన, 28న రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఆలయానికి ప్రధాన రహదారులు

బస్వాపూర్ శివార్లలో మల్లన్నగుట్ట ఆలయం హైదరాబాద్‌కు 75 కిలో మీటర్లు, మెదక్‌కు 25, నర్సాపూర్‌కు 26, వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెల్దుర్తి, నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కన ఉంది. హైదరాబాద్ నుంచి తూప్రాన్, వెల్దుర్తి మీదిగా.. మెదక్ నుంచి వెల్దుర్తి మీదిగా.. నర్సాపూర్ నుంచి కుకునూర్ మీదిగా ఆలయానికి చేరుకోవచ్చు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పేదోడికి అం డగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ చిత్తశుద్ధితో పోరాడుతోందని, సూర్యచంద్రులున్నంతకాలం ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ వంద వసంతాల వేడుకల సందర్భంగా మంగళవారం చేర్యాల గాంధీచౌక్ నుంచి అంగడిబజారు వరకు పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. భూమి కోసం, భుక్తికోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. త్యాగాల చరిత్ర సీపీఐ సొంతమన్నారు. దున్నేవాడికి భూమి హక్కుల కోసం జరిపిన పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని, 5వేల గ్రామాలు రాజరిక పాలనకు విముక్తి కలిగిందన్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా పోరాట విరామమెరుగలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మందపవన్, జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, నాయకులు గడిపె మల్లేశ్, బట్టు దయానందరెడ్డి, అందె అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేశ్, కిష్టాపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్, ఈరు భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, గూడ పద్మ, రామగల్ల నరేశ్, ఉడుత సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు పాండు

ఏడాదిలో రూ.3.50 కోట్లు మంజూరు

మునిపల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి.. కాంగ్రెస్ కేవలం ఒక్క ఏడాదిలోనే చేసి చూపించిందని ఎంపీటీసీ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బుర్కుల పాండు అన్నారు. మంగళవారం మండలంలోని బుదేరా చౌరస్తాలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా సహకారంతో మునిపల్లి మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3.50కోట్లను మంజూరు చేసి మండలంలో సీసీరోడ్డు, మురికి కాలువలు, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా, మండల పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ హయాంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని వివరించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, అమరేశ్వర్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మాసాయిపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాసాయిపేట గ్రామం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం రోడ్డు దాటుతున్న ఓ యువతిని అతివేగంగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు అతివేగంగా ఢీ ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది చేగుంట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి కథనం ప్రకారం.. కామారెడ్డి మండలం ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన వడ్డెర సాయవ్వ (45) తూప్రాన్‌లోని తమ బంధువుల వద్దకు మంగళవారం ఉదయం రైలు ద్వారా వచ్చి స్టేషన్ మాసాయిపేటకు వచ్చింది. అక్కడ జాతీయ రహదారిని దాటుతుండగా, వేగంగా వస్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

హరీశ్‌కు మల్లన్నసాగర్ భూనిర్వాసితుల లేఖ

గజ్వేల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి హరీశ్‌రావుకు మల్లన్నసాగర్ భూనిర్వాసితులు హయతోద్దీన్ లేఖరాశారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడిన మాటలను లేఖలో ఖండించారు. తన నియోజకవర్గంలోని కొచ్చగుట్టపల్లి, గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మసాగర్ భూనిర్వాసితుల అంశాలపై మాట్లాడకుండా గజ్వేల్‌కు వచ్చిన ప్రతిసారి మల్లన్నసాగర్ అంశంపైనే మాట్లాడడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర్‌లు తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



శ్రీరామ మందిర నిర్మాణం కోసం వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

రామమందిర నిర్మాణానికి అనుమతులు

చిన్నశంకరంపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామ శివారు ఏడిప్పల్ అటవీప్రాంతంలో శ్రీరాముని మందిర నిర్మాణానికి అధికారులు అనుమతి ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు తాము తీర్మానం చేసుకున్న ప్రతులను వారికి అందజేవారు. మంగళవారం గ్రామస్థులు అటవీశాఖ, డీఎస్పీ, సీఐ, ఎస్సై, ఇతర అధికారులకు సదరు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఇక్కడ శ్రీరాముని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నామని, ఆలయ నిర్మాణానికి సహకరించాలని అధికారులను కోరారు. ఈ మేరకు గ్రామస్థులంతా తీర్మానం చేశామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు రాజు, శంకర్, సందీప్, శేఖర్, నర్సింహులు, మహేందర్, రవి, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.25 వేల విత్‌డ్రా

వ్యక్తిని ఏమార్చి మోసగించిన కేటుగాళ్లు

దుండగుల ఆచూకీ చెబితే రివార్డ్



పోలీసులు విడుదల చేసిన నిందితుల ఫొటోలు

మెదక్ అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఏటీఎం సెంటర్‌కు డబ్బులు డ్రా చేయడానికి వచ్చిన వ్యక్తిని ఏమార్చి రూ. 25వేలు డ్రా చేసిన కేటుగాళ్ల వ్యవహారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మెదక్‌లోని యూనియన్ బ్యాంక్ ఏటీఎం వద్దకు మంగళవారం ఓ వ్యక్తి డబ్బులు డ్రా చేయడానికి వచ్చాడు. కార్డును ఉపయోగించి డబ్బులు తీయడం ఎలాగో తెలియని ఆ వ్యక్తి పక్కనున్న వారి సాయం కోరాడు. సాయం చేసినట్లు నటించిన కేటుగాళ్లు బురిడీ కొట్టించి అతని కళ్లముందే కార్డు మార్చేశాడు. ఆ తర్వాత కొట్టేసిన కార్డుతో అక్కడి నుంచి ఉడాయించారు. ఆ కార్డును ఉపయోగించి బాధితుడి ఖాతా నుంచి రూ.25 వేలు నగదును డ్రా చేశారు. మోసపోయిన విషయం ఆ తర్వాత గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఏటీఎం సెంటర్ వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా మోసగాళ్లను ఫొటోలను రిలీజ్ చేశారు. కేటుగాళ్ల ఆచూకీ తెలిస్తే 87126 57913, 87126 57878 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, దుండగులను పట్టించిన వారి రివార్డ్ అందజేస్తామని పట్టణ సీఐ నాగరాజు ప్రకటించారు.

అమీన్‌పూర్‌కు ప్రత్యేక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్


భవనం పరిశీలించిన ఎమ్మెల్యే



భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): అమీన్‌పూర్ మండలానికి ప్రత్యేక ఎక్సైజ్ పోలీసు స్టేషన్ మంజూరు చేస్తూ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు పటాన్‌చెరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న అమీన్‌పూర్ మండలాన్ని పునర్విభజిస్తూ ప్రత్యేక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ మంజూరు అయింది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్, ఎక్సైజ్ అధికారులు స్టేషన్ ఏర్పాటు చేసేందుకు భవనాన్ని పరిశీలించారు. మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటలో పాత పంచాయతీ కార్యాలయ భవనంలో ఎక్సైజ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై కొత్త ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోకి అమీన్‌పూర్, రామచంద్రాపురం మండలాలు వస్తాయన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఎక్సైజ్ స్టేషన్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్నారు. ఆయన వెంట ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారంనర్సింహగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, ఏఈ ప్రవీణ్ తదితరులున్నారు.

పొలంపల్లిలో థాయిలాండ్ బృందం పర్యటన



చేగుంట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొలంపల్లి గ్రామంలో థాయిలాండ్ బృందం పర్యటించింది. సింజట విత్తన కంపెనీకి చెందిన ఈ బృందం తాము సరఫరా చేస్తున్న గ్లౌజ్, హెల్మెట్, క్యాప్, స్ప్రే మౌత్ లాంటి పరికరాలను రైతులకు, కంపెనీలో పని చేస్తున్న వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారు అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామంలో బస్ షెల్టర్ శిథిలావస్థలో ఉందని ఈ సందర్భంగా గ్రామస్థులు కొందరు బృందం దృష్టికి తీసుకెళ్లగా, బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని బృందంలోని సభ్యులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో థాయిలాండ్ బృందంతో పాటు ఇండియా పేరెంట్స్ సీడ్ మేనేజర్‌లు వేణుగోపాల్, సుధీర్ బైట్ల, హైదరాబాద్ మేనేజర్లు సత్తిరెడ్డి, రమేష్, తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందు





దుబ్బాక/సంగారెడ్డిరూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడిజిల్లాలో ఇఫ్తార్ విందులు జోరుగా సాగుతున్నాయి. దుబ్బాకలో ముస్లింలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆయన టోపీ ధరించి వారితో కలిసి ఇఫ్తార్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు కలెక్టర్ క్రాంతి వల్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్వో పద్మజారాణి, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆటకట్టు

అతివలకు అండగా షీ టీం... జిల్లాలో మూడు బృందాలు

- బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో మఫ్టీలో పోలీసులు
- జిల్లాలో 200 పైగా హాట్‌స్పాట్లు.. నిరంతర నిఘా
- అసభ్యంగా ప్రవర్తించినవారికి కౌన్సెలింగ్
- పాఠశాల, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు



సిద్దిపేట క్రైం, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): వివిధ పనుల నిమిత్తం రోడ్లపై వెళ్తున్న బాలికలు, యువతులు, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఆకతాయిలకు జిల్లాలో ఉన్న షీ టీం బృందాలు ముకుతాడు వేస్తున్నాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను నివారించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీంలు మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. పోలీసులు వేధింపులకు పాల్పడుతున్న పోకిరిల భరతం పడుతున్నారు. విద్యాసంస్థల్లో సదస్సులు ఏర్పాటు చేసి విద్యార్థినులకు ధైర్యాన్ని కల్పిస్తున్నారు. చౌరస్తాలు, మార్కెట్లు, కాలేజీలు, లేడీస్ హాస్టళ్లు, బస్టాండ్ల వద్ద పోలీసులు మఫ్టీలో ఉంటూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. వినకపోతే కేసులు నమోదు చేస్తున్నారు.

మూడు బృందాలు..

సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్లలో మూడు షీ టీం బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి షీ టీం బృందంలో ఒక ఏఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ఉంటారు. ప్రతీరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు రద్దీ గల ప్రాంతాలలో గస్తీ కాస్తున్నారు. మహిళలపై అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించేవారిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. మరోసారి మహిళల పట్ల తురుచుగా ప్రవర్తిస్తే ఈ పెట్టి కేసులు నమోదు చేస్తున్నారు. 2024 జనవరి నుంచి 2025 ఫిబ్రవరి వరకు సుమారు 600 మంది ఆకతాయిలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. 16 మంది పై కేసులు నమోదు చేశారు.

హాట్ స్పాట్లపై నిరంతర నిఘా

మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశాం. షీ టీంకు ఫోన్ వస్తే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. తరచూ వేధింపులు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ఆ ప్రాంతాలలో సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశాం. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సాయం పొందాలి. అలాగే షీ టీం వాట్సాప్ నంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100కు సమాచారం అందించాలి.

-డాక్టర్ బి.అనురాధ, సీపీ

హాట్ స్పాట్‌ల వద్ద ప్రత్యేక నిఘా

తరచూ వేధింపులు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా మొత్తంలో సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలో మొత్తం 200 పైగా హాట్‌స్పాట్‌లను గుర్తించారు. ప్రతీరోజు 3 నుంచి 4 సార్లు సందర్శించి ఆకతాయిలా భరతం పడుతున్నారు. గడిచిన సంవత్సరంలో జిల్లాలో షీటీంలు హాట్ స్పాట్‌లను 2800 సార్లు సందర్శించారు.

అవగాహన కార్యక్రమాలు

షీ టీం బృందాలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లోని విద్యార్థులకు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలపై, నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఎవరైనా యువతులపై మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వెంటనే షీ టీంను సంప్రదించాలని తెలియజేస్తున్నారు. గడిచిన సంవత్సరంలో జిల్లాలో సుమారు 340 సార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి చుక్క రాములు

పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు

సిద్దిపేట అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో నీరు అందక ఎండి పోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చుక్క రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేటలో నిర్వహించిన సీపీఎం జిల్లా స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు భరోసా ఇవ్వడంతోపాటు వడగళ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. జిల్లాలో రిజర్వాయర్లు ఉన్నా పంట పొలాలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బందకింది అరుణ్ కుమార్, అమ్ముల బాల నరసయ్య, తిప్పారపు శ్రీనివాస్, జాళిగపు శిరీష తదితరులు పాల్గొన్నారు.

సోషల్‌మీడియాలో మంచి, చెడును గుర్తించాలి

● ఏసీపీ మధు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ మధు

సిద్దిపేట కల్చరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సోషల్‌మీడియాలో మంచి, చెడును గుర్తించాలని సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. ఈ నెల 30న రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకుని సిద్దిపేట ఎన్జీవోస్ భవన్‌లో మంగళవారం పీస్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. తప్పు చేసిన వారిని చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, అయిత బాలరాజేశం, జనార్దన్, బొమ్మల యాదగిరి, బైరి శంకర్, రాజారాం, ఎజాజ్ అహ్మద్, అత్తు ఇమామ్, జావిద్, ఖలీమ్, గౌసొద్దీన్, మొహిజ్, కృష్ణ కలేబ్, జెర్మియా, సైమాన్ తదితరులు పాల్గొన్నారు.

● మద్దూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రశాంత వాతావరణంలో పండగలు నిర్వహించుకోవాలని ఎస్ఐ షేక్ మహబూబ్ అలీ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాజ్ మహమ్మద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

'స్టీల్ బ్యాంక్‌లను సద్వినియోగం చేసుకోవాలి'



స్టీల్ బ్యాంక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సిద్దిపేట రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెర్ప్ హ్యూమన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సునిత, పెన్షన్ డైరెక్టర్ గోపాల్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడు గ్రామంలోని స్టీల్ బ్యాంక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో అనేక అనర్థాలు సంభవిస్తాయన్నారు. శుభకార్యాలకు గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకూ దోహదపడుతుందన్నారు. క్యాక్రమంలో డీఆర్‌డీవో జయదేవ్ ఆర్య, ఏపీడీ మధుసూదన్, డీపీఎం కరుణాకర్, ఏపీఎం విజయ నిర్మల, సీసీ రాజయ్య తదతరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

● సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్



అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట టౌన్, మార్చి25(ఆంధ్రజ్యోతి): అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని పలు వార్డుల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. అనుమతి లేకుండా పట్టణంలోని 21వ వార్డులో టిఫిన్ సెంటర్ భవనానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ తీసుకున్నందుకు రూ.15 వేలు జరిమానా విధించారు. డ్రైనేజీ కనెక్షన్ కోసం తప్పనిసరిగా మున్సిపల్ అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే కాంచిట్ చౌరస్తా వద్ద వ్యర్థాలను నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో వేసినందుకు రెండు చికెన్ సెంటర్ల యజమానులకు రూ. 1500, రూ.1000 జరిమానా విధించారు. పాత మార్కెట్లో దుకాణాల వద్ద వెలువడుతున్న చెత్తను రోడ్డుపైన, బహిరంగ ప్రాంతాల్లో వేయకుండా, మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని సూచించారు. పట్టణంలోని 31వ వార్డులో డ్రైనేజీలో చెత్తచెదారాన్ని గమనించిన ఆయన ఈ విషయమై ప్రజలకు పలు సూచనలు చేశారు.

బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు

కొండపాక, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొండపాక మండలం మర్పడగ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న గుడికందుల భవ్యశ్రీ అనే విద్యార్థిని తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం కొంత ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భూమయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రకాశ్, మల్లేశం, క్రిష్ణవేణి, రమేశ్ బాబు, అశోక్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి వైకుంఠరథం వితరణ

కోహెడ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శనిగరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి గాజె కుటుంబ సభ్యుల సౌజన్యంతో రూ2.50 లక్షల విలువ గల వైకుంఠరథాన్ని మంగళవారం విరాళంగా అందజేశారు. దీనిని గ్రామ ప్రత్యేక అధికారి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి చందు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కర్ర శ్రీహరి, మాజీ సర్పంచ్‌లు గాజె శ్రీధర్, కర్ర రవీందర్, ప్రతాప్‌రెడ్డి, గాజె వెంకన్న, గాజె శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి, అజయ్, మహేందర్, భిక్షపతి, శంకరయ్య, పాపయ్య, శశిధర్ తదితరులు ఉన్నారు.

పంటకు ట్యాంకర్‌తో నీటి సరఫరా



సిద్దిపేట అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన సంపత్ యాదవ్ ఎండిపోతున్న తన రెండు ఎకరాల వరి పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు. నిత్యం ఒక్కో వాటర్ ట్యాంకర్‌కు రూ.800ల చొప్పున చెల్లించి పంటకు నీరు అందిస్తున్నాడు. చుట్టూ ప్రాజెక్టులు ఉన్నా పంట నీరందక పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా సాగునీరు విడుదల చేసి పంటలను కాపడాలని కోరారు.

కేవీలో ప్రవేశాలకు లాటరీ

సిద్దిపేట కల్చరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట కేంద్రీయ విద్యాలయంలో ఒకటవ తరగతి ప్రవేశాలకు విద్యార్థులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. మంగళవారం జరిగిన సీట్ల భర్తీలో జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో లాటరీ ద్వారా సీట్ల భర్తీ చేశారు. ఒకటవ తరగతిలో 80 సీట్లకుగానూ 262 మంది అప్లై చేసుకున్నారు. కాగా 80 సీట్లలో ఆర్‌టీఈ (రైట్ టూ ఎడ్యుకేషన్ ఆక్ట్) కింద 20 సీట్లు, 60 సీట్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో భర్తీ చేశారు. ఇందులో కూడా ఏవైనా మిగిలిపోయిన సీట్లు ఉంటే వెయిటింగ్ లిస్ట్ ప్రకారం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ప్రిన్సిపల్ సూర్యప్రకాశ్ తెలిపారు. ఆపై తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను ఆఫ్‌లైన్ విధానంలో విద్యార్థులను తీసుకుంటామన్నారు.

మహానీయుల విగ్రహాలను ఆవిష్కరించండి

గజ్వేల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను, మౌంటేన్‌ను ఆవిష్కరించాలని అంబేద్కర్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్యను సంఘం అధ్యక్షుడు చింతకింది మల్లేశం ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాలను ప్రారంభించాలని కోరారు. ఆయనవెంట నాయకులు నత్తి నరేశ్, పెద్దింటి నవీన్, నత్తి శివకుమార్, చింతకింద యాదగిరి, మర్కుక్ మహేశ్, నత్తి మల్లేశం, పెద్దింటి కరుణాకర్, పెద్దింటి స్వామి, బయ్యారం దాసు, పెద్దింటి రవిందర్, దుబ్బాక మధు తదితరులున్నారు.

స్కావెంజర్లకు వేతనాలు చెల్లించాలి

సిద్దిపేట రూరల్,మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్కావెంజర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని పీఆర్‌టీయూ తెలంగాణ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పన్యాల జనార్దన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట రూరల్ మండలం మాచాపూర్ పాఠశాలలో మంగళవారం ఆయన మాట్లాడారు. డిసెంబరు నుంచి వేతనాలు అందకపోవంతో స్కావెంజర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కొండపాక, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసి వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వడ్లకొండ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన

హుస్నాబాద్ టౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కాంపిటేటివ్ ఎగ్జామ్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ భిక్షపతి, కాంపిటేటివ్ సెల్ ఇన్‌చార్జి చంద్రమౌళి, బాలరాజు, కుమారస్వామి, అనిల్‌కుమార్, విజయ, సుధామాధురీ, సబీ ఫాతిమా, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

గజ్వేల్‌ను ఎందుకు అభివృద్ధి చేయలే?

- మల్లన్నసాగర్ భూనిర్వాసితులను నిండా ముంచిందే బీఆర్ఎస్
- డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట మాదిరిగా గజ్వేల్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదో మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రజలకు సమాధానం చెప్పాలని సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు కామెంట్లపై ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గజ్వేల్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సవతితల్లి ప్రేమ చూపుతున్నారని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో బస్టాండును కూల్చివేసి ఆరు నెలల్లో కట్టారని, కానీ తొమ్మిదేళ్లయినా గజ్వేల్ బస్టాండ్‌ను ఎందుకు పూర్తి చేయలేదని, అలాగే కోమటిచెరువు మాదిరిగా పాండవుల చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదో హరీశ్‌రావు ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు. గజ్వేల్‌లో ఐదు వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని చెప్పి మోసం చేశారని, చివరకు మల్లన్నసాగర్ భూనిర్వాసితులను అందులో ఉంచి లక్కీడ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి వారికి పంచాయతీ పెట్టించారని పేర్కొన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆదిలో వ్యాధులను గుర్తిస్తే మేలు

● సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సిద్దిపేట టౌన్, మార్చి25(ఆంధ్రజ్యోతి): వ్యాధులను ముందుగా గుర్తిస్తే చికిత్స అందించే అవకాశముందని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్, నీలకంఠ డెంటల్, మెడికేర్ రీచ్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు ఎంఎస్ రమేష్, మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు సద్ది నాగరాజురెడ్డి, నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, ఎడ్ల అరవింద్ రెడ్డి, వడ్లకొండ సాయికుమార్, రపెల్లి విటోభ, పసకుల సతీష్, బీఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, తెల్జీరు శ్రీనివాస్ యాదవ్, సిటిజన్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి'



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్.వి.శ్రీకాంత్, ఉపాధ్యాయులు

సిద్దిపేట రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని దోపిడి, అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘువాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు పి.శ్రీనివాస్, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల పున:ప్రారంభానికి ముందే యూనిఫాంలు అందించాలి : ఏపీఎం

మద్దూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల పున:ప్రారంభానికి ముందే యూనిఫాంలు అందించాలని ఐకేపీ ఏపీఎం బాబూరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జాగృతి సమాఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో మహిళా టైలర్లకు దుస్తుల తయారీపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సారి ఒక్కో డ్రెస్సుకు రూ.75 అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలు ఒక్కపూట నడుస్తున్నందున ఉదయమే పాఠశాలకు వెళ్లి విద్యార్థుల కొలతలు పక్కాగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు ప్రేమలత, సిద్దిమల్లయ్య, టీవోటీ ట్రైనర్స్ సుజాత, సలీమా, అరుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



చేర్యాల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలను చేర్యాల మండల పంచాయత్‌రాజ్ పరిధిలో చేర్చడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం కమలాయపల్లి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు వజ్రోజు శంకరాచారి, గంధమాల లక్ష్మి, యాదగిరి, ఆరుట్ల కనకయ్య, సింగపాక మల్లయ్య, కొలుపుల రాజేశ్, సింగపాక బాలయ్య, గంధమాల కనకయ్య, పంజా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధి యంత్రం బహూకరణ



రాయపోల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రాయపోల్ మండలం బేగంపేట ప్రాథమిక పాఠశాలకు మంగళవారం ప్రభాత్ అగ్రి బయోటెక్ లిమిటెడ్ సీడ్స్ కంపెనీ వారు నీటిశుద్ధి యంత్రం అందజేశారు. కంపెనీ ప్రతినిది నగేష్‌కు, ఇందుకు సహకరించిన వెంకటేష్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బేగంపేట కాంప్లెక్స్ హెచ్ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రవీన్‌కుమార్, కిరణ్‌కుమార్, సీఆర్పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఏఐ ఆధారిత బోధనతో నైపుణ్యాభివృద్ధి

గజ్వేల్ రూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత బోధనతో భాషా నైపుణ్యాలు పెంపొందుతాయని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ భాస్కర్ అన్నారు. మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో ఇంటలెజెన్స్(ఏఐ) ఆధారిత బోధనను స్థానిక మండల విద్యాధికారి కృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, అవగాహన కలుగుతాయన్నారు. ఈ బోధనతో అభ్యసన సామర్థ్యాలు పెంపొందుతాయన్నారు.

'రైతన్నలను కూలీలుగా మార్చే కుట్ర'

మిరుదొడ్డి, మార్చి25 (ఆంధ్రజ్యోతి) : కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు రైతులను కూలీలుగా మార్చే కుట్రలు పన్నుతున్నారని మిరుదొడ్డి మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు పోలీస్ రాజులు విమర్శించారు. మంగళవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులకు సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, దాంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వం 60శాతం భరిస్తుందని, 30శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తుందని, రైతు కేవలం 10శాతం డబ్బులను కట్టుకుంటున్నారన్నారు. తెలంగాణలో మాత్రం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా భరించడంలేదని ఆరోపించారు. ఇదే విషయంపై ఎంపీలు పార్లమెంట్‌లో, అసెంబ్లీలో చర్చించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు బాల్‌రాజు, దిలిప్‌రెడ్డి, రాజయ్య, హైమద్ తదితరులున్నారు.

కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ మృతి

మద్దూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ , టీడీపీ సీనియర్ మండల అధ్యక్షుడు నలుసాని గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన అంత్యక్రియల్ని కుటుంబ సభ్యులు మంగళవారం స్వగ్రామమైన రేబర్తిలో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డితో పాటు జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్‌మావో గోపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఆలేటి యాదగిరి తదితరులు ఉన్నారు.



పేద ముస్లింలకు రంజాన్ తోఫా

నంగునూరు, మార్చి 25 : నంగునూరు మధిర గ్రామమైన హుస్సేన్ నగర్ ముస్లిం సోదరులకు సిద్దిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎండీ లియాఖత్ మంగళవారం రంజాన్ తోఫా(బట్టలు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, నాయకులు అరె శ్రీనివాస్, ఇమామ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల ముందస్తు అరెస్ట్

మద్దూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : చలో అసెంబ్లీ సందర్భంగా గ్రామైఖ్య సంఘాల కార్యకర్తలను మద్దూరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టినట్లు ఏఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో అంజనేయులు, రేణుక, బాలమణి, ఆరె లక్ష్మి తదితరులు ఉన్నారు.

వేలంతో రూ.46.46లక్షలు

గజ్వేల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి తైబజార్, పశువుల సంత వేలాన్ని మునిసిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. తైబజార్ వేలంలో 23మంది పోటీపడగా, ఎ.భిక్షపతి రూ.29.50 లక్షలకు దక్కించుకోగా, పశువుల సంత వేలంలో 32మంది పోటీపడగా చివరకు టి.రాజేశం రూ.16.96లక్షలకు దక్కించుకున్నారని కమిషనర్ గొల్కొండ నరసయ్య తెలిపారు. మొత్తం రూ.46.46లక్షల ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. ఈ వేలంలో మునిసిపల్ మేనేజర్, ఆర్ఐలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.